
## ఓటరు నమోదు, సవరణపై సమావేశం


గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి కార్యాలయంలో నిర్వహించిన సమావేశం

**మేడ్చల్, మే 22. ప్రభాతవార్త :** ఓటరు నమోదుతో పాటు ఓటరు లిస్టులో సవరణ తదితర విషయాలపై గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి కార్యాలయంలో సోమవారం ఏఈఆర్ఓ రాములు ఆధ్వర్యంలో ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు, బీఎల్‌వోల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓటరు నమోదు, పేరు, అడ్రస్సు సవరణ, పుట్టినతేది సవరణ, ఆదార్‌సీడింగ్, ఫోటో మార్పు, ఓటరు తొలగింపు తదితర వారిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలరాజు, సాయిపేట శ్రీనివాస్, హేమంత్‌రెడ్డి, సరస్వతి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు సంజీవగౌడ్, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, నాగరాజు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త


## కుటుంబాలను నిలబెట్టేందుకే సీడీఈడబ్ల్యూ

**- కౌన్సిలింగ్ చేయనున్న నిపుణులు**

**- మహిళ సమస్యలు, చైల్డ్ సేఫ్టీపై అవగాహన కల్పిస్తాం : సీపీ స్టీఫెన్ రవీంద్ర**


సిబ్బందితో మాట్లాడుతున్న సీపీ స్టీఫెన్ రవీంద్ర

**రంగారెడ్డి మే 22, (ప్రభాతవార్త) :**
సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని అల్వాల్, పేట్ బషీరాబాద్, జీడిమెట్ల పోలీస్ స్టేషన్లలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నూతనంగా ఏర్పాటు చేసిన సీడీఈడబ్ల్యూ కౌన్సిలింగ్ కేంద్రాలను ఈ రోజు సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు డీజీపీ అంజనీ కుమార్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ పోలీస్ శాఖ మహిళలు, చిన్నారుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కుటుంబ సమస్యలను పరిష్కారించేందుకు సేఫ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో సీడీఈడబ్ల్యూ సెంటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. కుటుంబ కలహాలతో విడిపోతున్న ఎంతో మందికి వారి సమస్యలను సామారస్యంగా పరిష్కరించుకోవడానికి ఈ సెంటర్లు దోహదపడుతాయన్నారు. అందులో భాగంగా మహిళా, చైల్డ్ సేఫ్టీ పై అవగాహన కల్పించేందుకు ఏవీ ఆడియో విజువల్ వాహనాన్ని ప్రారంభించామన్నారు. అతి త్వరలోనే మొయినాబాద్, రాజేంద్రనగర్, శంషాబాద్, ఆర్సీ పురం పోలీస్‌స్టేషన్లలోనూ ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా బాలానగర్ జోన్ పరిధిలో జీడిమెట్ల స్టేషన్‌లో సహితం ఈ సెంటర్‌ను బాలానగర్ డీసీపీ టి.శ్రీనివాస్‌రావు సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ నితికపంత్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ డివి శ్రీనివాసరావు, పేట్ బషీరాబాద్ ఏసీపీ రామలింగరాజు, మేడ్చల్ లా అండ్ అర్డర్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, అల్వాల్, పేట్ బషీరాబాద్, షామీర్పేట్, మేడ్చల్ సీఐలు గంగాధర్, ప్రశాంత్, సుదీర్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహలపై ప్రజలకు అవగాహన

**బొంరాస్‌పేట్,మే22,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం నాందార్‌పూర్ గ్రామంలో పోలీస్‌లు బాల్య వివాహలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహలు చేయడం చట్టరీత్యా నేరం అని ఎఎస్‌ఐ కృష్ణయ్య అన్నారు.బాల్య వివాహలు చేయడం వలన జరిగే అనర్థాలను ప్రజలకు వివరించారు.ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బాల్య వివాహల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.తల్లిదండ్రులు పిల్లల వివాహం విషయంలో తోందరపడకుండా ప్రభుత్వం నిర్ణయించిన వయస్సు వచ్చిన తర్వత మాత్రమే వివాహం చేయాలని లేకుంటే వారి శారీరక, మానసిక తదితర ఇబ్బందులు తప్పవని అయన ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ప్రజలు పాల్గోన్నారు.


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీస్‌లు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించి మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, పాల్గొన్న డిఆర్‌ఓ లింగ్యానాయక్


ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి

**మేడ్చల్ కలెక్టరేట్‌లో ...**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 22, ప్రభాతవార్త :** కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను జిల్లా అధికారులు సత్వరమే పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 98ధరఖాస్తులు, ఫిర్యాదులు,వినతులు అందినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి పేర్కొంటూ జిల్లా నుంచి ప్రజలు తమ ధరఖాస్తులు తీసుకుని ప్రజావాణిలో ఇచ్చి పరిష్కారం కోసం ఆశతో ఉంటారని, ప్రతి ధరఖాస్తును జిల్లా సంబంధిత అధికారులు పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజల నుంచి ధరఖాస్తులు, వినతులు, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను ప్రజావాణి వెబ్‌సైట్‌లో ఎప్పటకపుడు అప్‌డేట్ చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ లింగ్యానాయక్‌తో పాటు జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో...**

**వికారాబాద్, మే 22, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరగా పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి 216 ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఇట్టి దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉంచరాదని సూచించారు. అంతకుముందు కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ, జూన్ మాసం నుండి పాఠశాలలు, కళాశాలలు పునః ప్రారంభంకానున్నందున ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, కేజీబీవీ వసతి గృహలలో చిన్న చిన్న మరమ్మతులు ఏవైనా ఉంటే వాటిని గుర్తించి పంచా యతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా మరమ్మతులు చేసేందుకు ప్రతి పాదనలు పంపాలన్నారు.ముఖ్యంగా త్రాగునీరు, విద్యుత్తు, మరు గుదొడ్లు బాగు చేయించాలన్నారు. మున్సిపల్ గ్రామ పంచాయతీ శాఖల ద్వారా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. త్వరలో నిర్వహించ నున్న గ్రూప్- 4 పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. అటెండెన్స్ యాప్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు గాను ఏప్రిల్, మే మాస ములకు సంబంధించి ఈ శుక్రవారం సమీక్ష నిర్వహించ న్నట్లు, అం దుకు సంబంధించిన అటెండెన్స్ వివరాలతో పాటు జీతభత్యల చెల్లిం పు వివరాలను తీసుకురావాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర అవత రణ దినోత్స వం సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేప ట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై తాజా నివేదికల సమాచారాన్ని ఈ శుక్రవారం వరకు అందజేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ,జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో భాగ్యరెడ్డి వర్మ 135వ జయంతి

**-దళిత ఆత్మ గౌరవ పతాకం భాగ్యరెడ్డి వర్మ**

**-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి**


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన భాగ్యరెడ్డి వర్మ 135వ జయంతి కార్యక్రమంలోని పాల్గొని మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి,పాల్గొన్న పలువురు అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 22, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో భాగ్యరెడ్డి వర్మ 135వ జయంతి కార్యక్రమాన్ని సంబంధిత జిల్లా అధికారులు నిర్వహించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో భాగ్యరెడ్డి వర్మ 135వ జయంతి కార్యక్రమం సందర్భంగ ఆయన చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, పలువురు జిల్లా అధికారులు పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ దళిత ఆత్మ గౌరవ పతాకం డాక్టర్ భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో డా.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను నిర్వహించటం జరిగిందన్నారు. హైదరాబాద్ సంస్థానంలో భాగ్యరెడ్డి వర్మ 1906-1933మధ్య 26దళిత పాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి పునాదులు వేశారని ఆయన సేవలు ప్రశంసనీయమని అన్నారు. దళితవైతాళికుడిగా ప్రసిద్ది చెందిన భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడవాలని ఆయన సూచించారు. దళితుల అభ్యున్నతికి దళితమహిళల విద్యార్థుల కోసం భాగ్యరెడ్డి వర్మ ఎంతో కృషి చేశారని ఆయన కొనియాడారు. ప్రభుత్వం అధికారికంగ ఆయన జయంతి కార్యక్రమాన్ని నిర్వహించటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ లింగ్యానాయక్, లా ఆఫీసర్ చంద్రావతి, సిపిఓ మోహన్‌రావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన కంపెనీలు, డీలర్ షాపులపై టాస్క్‌ఫోర్సు అధికారులు దాడులు

**-శామీర్‌పేట మండలంలో కొనసాగిన వైనం**

**-రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలి**

**-గడువు దాటిన వాటిని విక్రయిస్తే చట్టరీత్య చర్యలు**

**శామీర్‌పేట, మే 22, ప్రభాతవార్త**
శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల్లో రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్సు అధికారులు విత్తన కంపెనీలపై, డీలర్ షాపులతో ఆకస్మిక దాడులు నిర్వహించి తనిఖీలు చేశారు. సోమవారం నూజీవీడు సీడ్స్‌ను, అచ్ ఆగ్రోసీడ్స్, నవత ట్రాన్స్‌ఫోర్టు, దేవరయాంజాల్‌లోని యూనివెజ్ సీడ్స్, మహికోకంపెనీ గోదాం, శామీర్‌పేటలోని షేక్ చాంద్ షపు, తూంకుంటలోని సాయి సంజన ఎంటర్‌ప్రైజెస్ షాపులో, తనిఖీలు చేపట్టి విత్తన నిల్వలు, స్టాక్ రిజిష్టర్స్, లైసన్స్‌లు పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, కల్తీ విత్తనాలు, గడువుదాటిన విత్తనాలు అమ్మినట్లు అయితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. విత్తన కంపెనీలను, డీలర్ షాపులను ఆకస్మికంగ తనిఖీలు చేసిన వారిలో రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్సు బృందం సభ్యులు ఎడిఎ సుధాకర్‌బాబు, సిఐ ఎస్‌ఓటి జేమ్స్ బాబు, షీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్ మహేశ్‌బాబులు ఉన్నారు. కొంపల్లి ప్రాంతంలో దేవరయాంజాల్, తూంకుంట, శామీర్‌పేట ప్రాంతాల్లో అధికారుల బృందం దాడులు నిర్వహించి తనిఖీలు చేపట్టింది. వీరి వెంట శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి రమేశ్, కుత్బుల్లాపూర్ మండల ఎఒ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


శామీర్‌పేట మండలంలో విత్తన కంపెనీలు,డీలర్ షాపులపై దాడులు చేసి తనిఖీలు చేసిన రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్సు అధికారుల బృందం,వారితో పాటు పాల్గొన్న వ్యవసాయ అధికారులు దృశ్యం

## పేదలకు మెరుగైన వైద్యం అందించడానికే బస్తీ దవాఖానాలు

**-రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే**

**-కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి**

**-మేడ్చల్ మున్సిపాలిటిలో అభివృద్ధి పనులు, బస్తీ దవఖానాల ప్రారంభం**


మేడ్చల్‌లో బస్తీ దవాఖానాను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, మే 22. ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని విదాల అభివృద్ధి చేయడమే కాకుండాపేదలకు మెరుగైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి బస్తీ దవాఖానాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటిలోని 16వ వార్డులో సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, 11వ వార్డులో వైకుంఠదామం, 9వ వార్డు, 18వ వార్డుల్లో బస్తీ దవఖానాలను సోమవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలే దేశానికి ఓ తలమానికమని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విదంగా తెలంగాణలో అభివృద్ధి జరిగిందని, అదే విదంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. కృష్ణా, గోదావరి నీటిని ఫిల్టర్ చేసుకుని తాగడం సీఎం కేసీఆర్ చలువేనని అన్నారు. ఒకప్పుడు గోదావరి నీటిని నెత్తిన చల్లుకుని మొక్కుకునేవారిమని, అలాంటిని నేడు ఆ నీటినే తాగడానికి, వాడుకోవడానికి ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చుదిద్దుకున్నామని, గురుకులాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. బస్తీలోని పేదప్రజలకు అదే బస్తీలో మెరుగైన వైద్యం అందించాలనె ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయిస్తున్నారని, పేదలకు సుస్తీ చేస్తే మెరుగైన వైద్యం కోసం రూ. 10 వేల కోట్లు కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్‌దే నని అన్నారు. నియోజకవర్గంలోని ఒక్కో మున్సిపాలిటిలో 5 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. కార్పోరేట్ వైద్యం పేదలకు అందించాలని అల్వాల్‌లో వెయ్యి పడకల ఆస్పత్రిని నిర్మించుకోబోతున్నామని తెలిపారు. తెలంగాణలో పించన్లు, రైతుబంధు, రైతు భీమా, దళితబందు ఇచ్చి ఆదుకుంటుంటే ఎక్కడా ఏమి చేయలేని వారు కొందరూ రాబోయేది మేమే, మేమే వస్తున్నం అని పలుకుతూ తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. కనీసం మీరు రోడ్లు వేసిరా, లైట్లు వేసారా, ఏమి చేయలేకుండా మేమే వస్తం అని చెప్పుకుంటే నమ్మే వారు ఎవరు లేరని, మిమ్మల్ని ఎవరు గుర్తించరని ఆరోపించారు. మేడ్చల్ నియోజకవర్గానికి డిగ్రీ కళాశాల వచ్చిందని, పని చేయలేని వారు దీక్షలు చేస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విదంగా రాష్ట్రంలో పనులు జరుగుతూ అభివృద్ధి జరుగుతున్నదని అన్నారు. ఇండ్లు కూలిపోయిన వారికి, ఇండ్లు లేని వారికి తక్షణమే రూ. 3 లక్షల ఆర్థిక సహాయంప్రభుత్వం అందించనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహరెడ్డి, కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు, కౌన్సిలర్లు భవాణి రాఘవేందర్ గౌడ్, లావణ్య హన్మంత్‌రెడ్డి, గణేష్, మణికంఠ, శివకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, హరికృష్ణ, కొడే మహేష్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, నాయకులు నర్సింహరెడ్డి, రాఘవేందర్‌గౌడ్, శ్రవణ్‌కుమార్, రవీందర్, నాగరాజు, మధూకర్ యాదవ్, నరేందర్, రామస్వామి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపేరుతో కాలువలు తవ్వి..

**- నెలలు గడుస్తున్నా తొంగిచూడని పంచాయతీ**

**-అమ్డాపూర్ గ్రామ నివాసులకు తప్పని ఇక్కట్లు**

**-ఇంట్లోకి వెళ్లాలంటే దూకాల్సిన దుస్థితి**

**-పట్టించుకోని సర్పంచ్, అధికారులు**


ఆదివారం కురిసి వర్షనికి ఇంటి చుట్టు నీరు చేరి దారి లేకుండా పొయిన ఓ ఇళ్లు

**మొయినాబాద్,మే 22, ప్రభాతవార్త :**
ప్రజా సంక్షేమం కోసం అంటు అభివృద్ధి చేస్తున్నామని చెప్పు, ఇష్టానుసారంగా అండర్ డ్రైనేజ్ పేరుతో పెద్ద, పెద్ద కాలువలను నివాస గృహలకు అడ్డంగా త్రోవి, నెలలు గడుస్తున్నా, కనీసం తోంగి చూడని గ్రామ పంచాయితి, మొయినాబాద్ మండలంలోని అమ్డాపూర్ గ్రామంలోని కోంత మంది నివాసులకు పంచాయితి, నిర్లక్ష్యంతో తప్పని ఇక్కట్లు, ఇంటిలోకి వెళ్లాలంటే పరుగెత్తి అవతలికి దూకి వెల్లాల్సి న దుస్థితి, ఏర్పడింది, కొత్తఇండ్ల కాలనీల్లో నివాసం ఉంటున్న గ్రామస్థులకు అండర్ డ్రైనేజ్ వేస్తామంటు, పైప్‌లైన్‌ల కోసం కాలువలు త్రోవి, నెలలు పూర్తిఅయినా ఒక్కరు అంటే, ఒక్కరు తోంగి చూడడంలేదు, గ్రామంలోని మధ్యపాగ నర్సింహ ఇంటి చూట్టు, అండర్ డ్రైనేజ్ పేరుతో గత నెల రోజుల క్రితం కాలువలు త్రోవి దానిని గాలికోదిలేసారు, ఆ చుట్టుప్రక్కల నివాసముంటున్న వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నపటికి, ఎవరు పట్టించుకోవడం లేదు. అక్కడి వారు, వారి ఇండ్లలోకి వెలాలంటే ఎటుదారి లేదు, ప్రక్కన ఇంటి వారు వివహం ఉందని కోళ బుజ్జయ్య, తన ఇంటిల్లో వివాహం ఉందని, ఒక్కడే సోంత డబ్బుతో పైపులు వేసి తన ఇంటి ముందు ఉన్న కాలువను పూడ్చుకున్నారు, ఇంచిమించి 4 ఫీట్ల లోతు కాలువలు త్రోవి గాలికి వదిలేస్తే, ఇండ్లలోకి ఎలా వెల్లాలంటు వారు ఆవేధనను వ్యక్తం చేస్తున్నారు, పలుమార్లు, గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకెల్లినా ప్రయోజం లేదు, సర్పంచ్ ఇంటికి వెళ్లి అడుగగా, గ్రామ కార్యాదర్శి, లేదని ఆయన నేనేమి చేయాలంటు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నాడని అంటున్నారు, అకాల వర్షలాతో తీవ్ర ఇబ్బందులేదురుకుంటున్నామని చెపితే, నేనేమి చేయాలి, గ్రామ పంచాయితిలో పనిచేసే సిబ్బందిలో ఒక వ్యక్తికి నేను కోద్దిగా త్రొవ్వమని చెప్పానని, ఆయన అంతలోతు తీస్తే నేనేమి చేయాలంటు నిర్లక్ష్యపు సమాదానం చెప్తుండడంతో, ఏ దిక్కుతొచ్చని బాధితులు వార్త పత్రికను సంప్రదించి, మా సమస్యను గ్రామాభివృద్ధి అధికారుల వద్దకు తీసుకేళ్లాలని, వార్త పత్రికతో మాట్లాడుతూ గోడువెళ్ల బోసుక్కున్నారు, గ్రామ ప్రథమ పౌరుడు, సర్పంచ్‌కే ఇలాంటి సమస్య సంబందంల లేకుండా ఉంటే, మా గోడు ఎవరికి చెప్పుకోవాలని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు, కనీసం వర్షలు పడుతున్నాయి, కోద్దిగా ఇంటిలోకి వెల్లడానికి దారి కావాలని అడిగిన కనీసం స్పందనలేదు, ఇంటిలోకి వెల్లాలన్నా, పరుగెత్తు కోచ్చి అవతలికి దూకాల్సి న దుస్థితి ఉందని, ఆడపిల్లలు ఎలా ఇంటిలోకి వెల్తారని, ఇండ్లలో వయస్సు మల్లినవారు, ఆరోగ్యం క్షిణించిన వారు. ఎలా ఇంటిలోకి వెల్లాలో అధికారులే వచ్చి మాకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు, కురుస్తున్న వర్షలాకు ఇంటి చుట్టు మురుగు నీరు చేరి దోమలు, విపరీతంగా పెరగడం అనారోగ్య భారిన పడుతున్నామన్నారు, దారిలేక పక్కింటి వారు సోంతంగా డబ్బులు పెట్టుకోని పైపులు వేసుకోని పూడ్చిన దారి పై నుండి ఇంటిలోకి వెళ్తున్నామన్నారు, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలులో అలసత్వం వహించరాదు..

**-జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

**వికారాబాద్, మే 22, ప్రభాతవార్త:**
రైతులు ఆరుగాలం పాటు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలులో ఎలాంటి అలసత్వం వహించకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం వరి ధాన్యం కొ ుగోలు, సేకరించిన ధాన్యాన్ని వాహనాల ద్వారా మిల్లులకు తరలింపు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ నత్త నడకన సాగుతుందని, గత వారం రోజులుగా కేవలం 07 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే సేకరించి, 4,721 మెట్రిక్ ట న్నుల ధాన్యాన్ని మిల్లుల కు తరలించడం జరిగిందని తెలిపారు. నిన్న కురిసిన వర్షం కారణంగా ధాన్యం తడిసి నష్టం వాటిల్లినదని, దీనికి ఎవరు బాధ్యులని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తపరిచారు. పంట వర్షంలో తడిస్తే ఆ బాధ ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలని, రైతులకు నష్టం జరగకుండా ధాన్యం సేకరించిన వెంటనే కొ ుగోలు కేంద్రాలకు వాహనాల ద్వారా తరలిం చాలన్నారు. ప్రతిరోజు లక్ష్యం మేరకు ధాన్యం సేకరణ జరగాలని, అందుకు అధికారులం దరూ క్షేత్రస్థాయిలో నిమగ్నమై ఉండాలని ఆదేశించారు. మరో వారం పది రోజులలో రుతుపవనాలు రా ున్నందున ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి కావాలని సూచించారు. మిల్లర్లు సహకరించకుంటే అట్టి మిల్లులను సీజ్ చేస్తామని, ధాన్యం తరలింపు నకు కాంట్రాక్టర్లు వాహనాలను సమకూర్చకుంటే వాళ్లను కూడా తొలగించి అధికారులు అవసరమైన ట్రాక్టర్లు, వాహనాలు స్వయంగా సమకూర్చుకొని ధాన్యం తరలింపు పనులు చేపట్టాలని అన్నారు. అవసరమైన గన్ని బ్యాగులను కొనుగోలు కేంద్రాలకు వెంటనే అందజేయాలని పౌర సరఫ రాల శాఖ జిల్లా మేనేజర్ కు కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పనులు వేగవంతమయ్యేలా చూడాలన్నారు. ప్రతిరోజు ధాన్యం సేకరణపై సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని, నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఎన్నికలకు సంబంధించి ఆర్డీవోలు, తహసీల్దా ర్లు ప్రతి సోమవారం వారి పరిధిలో ప్రజా ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఓటర్ జాబితా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ, అవసరమైన ప్రతులను ప్రజా ప్రతినిధులకు అందజేయాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన పనులను ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేశ్వర్, పౌరస రఫరాల జిల్లా మేనేజర్ విమల, డీఆర్‌డీఓ కృష్ణన్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## మునీరాబాద్ గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్ రాజీనామా

**-పంచాయతీ కార్యదర్శి పనితీరుకు నిరసనగా సర్పంచ్ గణేష్ , ఉప సర్పంచ్ నర్సింగ్ రావు రాజీనామాలు చేసిన వైనం**

**-డిపిఓ కార్యాలయంలో అందజేసిన రాజీనామా పత్రాలు**

**మేడ్చల్, మే 22, ప్రభాతవార్త**
మునీరాబాద్ గ్రామపంచాయతీ సర్పంచు గణేశ్ చిట్టిమల్ల తన సర్పంచు పదవికి సోమవారం రాజీనామా చేసి ఆ పత్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) కార్యాలయంలో అందజేశారు. మేడ్చల్ మండలం మునీరాబాద్ గ్రామ సర్పంచు గణేశ్ చిట్టిమల్ల, అదే విధంగ ఆ గ్రామ ఉపసర్పంచు గుండ్రోల్ల నర్సింగ్‌రావు కూడ ఉపసర్పంచు పదవికి రాజీనామాలు చేశారు. వారు డిపిఓ కార్యాలయంలో రాజీనామా పత్రాలను అందజేశారు. అయితే మునీరాబాద్ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రమీలాదేవి పనితీరుకు నిరసనగా అవినీతి,అక్రమాలకు దిగుతూ ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి లంచాలతో గ్రామాన్ని అధర్మ గ్రామంగా మార్చటానికి పంచాయతీ కార్యదర్శి ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనికి నిరసనగా తాను సర్పంచు పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగ ఉపసర్పంచు సైతం తాను కూడ పంచాయతీ కార్యదర్శి తీరును నిరసిస్తూ తన పదవికి రాజీనామా చేసినట్లు డిపిఓ కార్యాలయంలో అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు, డిపిఓకు, మేడ్చల్ ఎంపిడిఓకు, ఎంపిఓకు వివరించినా వారి దృష్టికి తీసుకవెళ్లినా స్పందన లేదని దీన్ని నిరసిస్తూ సర్పంచు పదవికి, ఉపసర్పంచు పదవిలకు వారు రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. దయచేసి తమ రాజీనామా పత్రాలను ఆమోదించాలని కోరుతున్నట్లు సర్పంచు గణేశ్ చిట్టిమల్ల, ఉపసర్పంచు గుండ్రోల్ల నర్సింగ్‌రావులు కోరారు.

## 57వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ దీక్షలు

**రామాయంపేట, మే 22, ప్రభాతవార్త :** రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 57వ రోజుకు చేరుకున్నాయి. ఈసందర్బంగా అఖిలపక్షం నేతలు మాట్లాడుతూ రామాయంపేట పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల, మండలాల ప్రజలు రెవెన్యూ డివిజన్ కోరుకుంటున్నారు. కాబట్టి వెను వెంటనే ప్రభు త్వం రామాయంపేట ను రెవెన్యూడివిజన్‌గా ప్రకటించి ప్రజల కోరికలను నెరవేర్చాలని అన్నారు.జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీహాల్‌కు నిధులు మంజూరు చేయాలి



ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**గజ్వేల్, మే 22 (ప్రభాతవార్త):** క్షత్రియ రామజోగి కమ్యూనిటీ హాల్ భవనం నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని సోమవారం సిఎం మినీ క్యాంపు కార్యాలయంలో ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. సిఎం కెసిఆర్ అన్ని కులాలకు కమ్యూనిటీ హాల్‌లు నిర్మాణం చేస్తున్నారని, క్షత్రియ రామజోగి కులానికి నూతన భవనం ఏర్పాటు చేయించాలన్నారు. భవన ఏర్పాట్లకు, మంజూరు కోసం కృషి చేస్తానని వంటేరు ప్రతాప్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ రామజోగి జిల్లా అధ్యక్షుడు గుజ్జేటి వెంకటేశం, ఉపాధ్యక్షుడు గుజ్జేటి శ్రీనివాస్, 15వ వార్డు కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, 15వ వార్డు బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు కొంగల్ల వేణు, గుజ్జేటి వెంకన్న, ఉప్పలయ్య, రాంబాబు, తిరుమలమ్మ, శారద, రమ, శోభ, సతీష్, శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాగ్యరెడ్డివర్మ జయంతి



భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**గజ్వేల్, మే 22 (ప్రభాతవార్త):** భాగ్యరెడ్డివర్మ 135వ జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలో మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి, తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చిప్పల యాదగిరి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాగ్యరెడ్డివర్మ వేసిన ప్రతి అడుగు, అతని ప్రతి చర్య అనుసరణీయమన్నారు. దేశములో భారతీయుల పురోగతికి హిందూ ఉద్యమ స్ఫూర్తితో మొదలుపెట్టి క్రమక్రమంగా హిందూ జాతులను సమీకరించారన్నారు. భాగ్యరెడ్డివర్మ 1922లో హిందూ సోషల్ సర్వీస్ లింగ్ స్థాపించి తన కార్యక్రమాలను మరింత విస్తరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, గంట స్వామి తదితరులు ఉన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తెమెట్టెలు అందజేత

**కొల్చారం, మే22 ప్రభాతవార్త:** పేదింటి ఆడబిడ్డ వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి సోమవారం పుస్తె మెట్టెలు అందజేశారు. మండల పరిధిలోని వరిగుంతం గ్రామానికి చెందిన దండు యేసమ్మ, దుర్గయ్య దంపతుల కుమార్తె రహేల్ వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, జంగంగారి శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**చిన్నశంకరంపేట, మే22,ప్రభాతవార్త:** ఇంటి తాలం పగల గొట్టి సోత్తును ఎత్తుకెళ్లిన ఘటన చిన్నశంకరంపేట పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానిక ఇంచార్జ్ ఎస్ఐ పోచయ్య కథనం ప్రకారం... పట్టణానికి చెందిన నాగమణి ఆదివారం సాయంత్రం ఇంటికి తాలం వేసి చందంపేటలో ఉండే తన కూతురు వద్దకు వెళ్లింది. ఉదయం పక్కన ఉండే వాళ్లు ఇంటి తాలం పగల కోట్టి, ఇంటి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించి నాగమనిణికి సమాచారం అందించారు. ఆమె ఇంటికి వచ్చి చూడగా బిరువాలో ఉన్న అద్దతులం బంగారం, 22000 రూపాయల నగదు, 28తులాల వెండి వస్తువులను గుర్తు తెలి యని దుండగులు ఎత్తుకెళ్లినట్లు ఆమె తెలిపింది. సుమారు 5లక్షల సొత్తు కెళ్లినట్లు బాదితురాలు వాపోయింది. నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఇంచార్జ్ ఎస్ఐ పోచయ్య తెలిపారు.

## గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి క్రీడాపోటీలు

**సంగారెడ్డి మున్సిపాలిటి మే 22,ప్రభాతవార్త:**

సిఎం కప్ సంగారెడ్డిజిల్లా స్థాయి క్రీడలు సోమవారం సంగారెడ్డిలో అట్టహసంగా ప్రారంభమయ్యాయి. సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియంలో సాయంత్రం ప్రారంభమైయ్యాయి. క్రీడపోటీలను జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ప్రారంభించారు.క్రీడకారుల చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ ఎ.శరత్ క్రీడా జ్యోతిని అందుకొని జిల్లా స్థాయి పోటీల క్రీడజ్యోతిని ప్రజ్వలింపజేశారు.జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన క్రీడకారులు చేసిన మార్చ్‌ఫాస్టు వందనంను స్వీకరించారు.ఈసందర్బంగా క్రీడా పతకాన్ని ఆవిష్కరించారు.జడ్పీ చైర్‌పర్సన్ నగారా మోగించి క్రీడలు ప్రారంభమైనట్లు ప్రకటించారు. క్రీడకారులను పరిచయం చేసుకొని, కలెక్టర్ కబడ్డి క్రీడకారులతో కబడ్డి ఆట ఆడి క్రీడలను లాంచనంగా ప్రారంభించారు. ఈసందర్బంగా జరిగిన సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ మంజూశ్రీజయపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎ.శరత్‌లు మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం క్రీడకారుల ప్రతిభను వెలికితీసేందుకు సిఎం కప్ క్రీడలను నిర్వహిస్తోందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడకారుల ప్రతిభను వెలికితీయడానికి మొదటిసారిగా సిఎం కప్ 2023ను ప్రారంభించినట్లు వారు పెర్కొన్నారు. క్రీడ స్ఫూర్తిని చాటుతూ సహృద్భావ వాతవరణంలో పోటీలను విజయవంతం చేస్తామని క్రీడకారులచే ప్రతిజ్ఞ చేయించారు. శాంతి కపోతాలను ఎగరవేశారు. కార్యాక్రమంలో జడ్పీ చైర్మేన్ మంజూశ్రీజయపాల్‌రెడ్డి,కలెక్టర్ ఎ.శరత్. రాష్ట్ర చేనేత అబివృద్ది సంస్థ చైర్మేన్ చింతాప్రభాకర్,జిల్లా ఎస్పీ రమణకుమార్, ఎమ్మెల్యేలు చంటి క్రాంతి కిరణ్, మానిక్‌రావు,భూపాల్‌రెడ్డి,ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, వైస్‌చైర్ పర్సన్ లతావిజేందర్‌రెడ్డి,డిసిఎంఎస్ చైర్మేన్ శివకుమార్, డిసిసిబి వైస్ చైర్మేన్ పట్నం మాణిఖ్యం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మేన్ నరహరిరెడ్డి,సిడిసి చైర్మేన్ బుచ్చిరెడ్డి, డిపిఓ సురేష్,ఆర్డీఓ నాగేష్, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు,మోహన్, జిల్లా యువజన క్రీడల అధికారి రామచంద్రరావు, జావేద్‌అలీ,మున్సిపల్ కమీషనర్ చంద్రశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్లు,పార్టీ ప్రజాప్రతినిధులు,ఎంపిపిలు, జడ్పీటిసిలు, వివిద శాఖల అధికారులు పాల్గోన్నారు.



క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్,కలెక్టర్



బీరప్ప ఉత్సవాలకు హాజరైన మల్‌శెట్టిని సన్మానిస్తున్న దృశ్యం

## కురుమలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**-గొర్రెల,మేకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపుమల్‌శెట్టి**

**నాగల్‌గిద్ద, మే 22, ప్రభాతవార్త:** కురుమలను ఎస్టీ జాబితాలో చేర్చాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపుమల్‌శెట్టి డిమాండ్ చేశారు. మం డలంలోని కారముంగి గ్రామంలో కొనసాగుతున్న బీరప్ప ఉత్సవాలను తిలకించేందుకు బాపుమల్‌శెట్టి గ్రామానికి చేరుకోగా ఉత్సవ కమిటి బాధ్యులు మల్‌శెట్టిని సాదరంగా స్వాగతం పలికారు. ఆలయంలో బాపుమల్‌శెట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపుమల్‌శెట్టి మాట్లాడుతూ కురుమలకు శాసన సభలో 10, పార్లమెంట్‌లో 2 సీట్లను ఆయా రాజకీయ పార్టీలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు గోవింద్ యాదవ్, ఓం ప్రకాశ్, సర్పంచ్ గుండేరావు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసును ఛేదించిన పోలీసులు

**పోలీసుల అదుపులో ఇరువురు నిందితులు సిఐ**



పోలీసుల అదుపులో శ్రీకాంత్ హత్య నేరస్తుల దృశ్యం

**జహీరాబాద్(కోహీర్), మే 22, ప్రభాతవార్త:** మద్యం మత్తులో పాత కక్షలను దృష్టిలో పెట్టుకుని యువకుడిని హత్య కేసును కోహీర్ పోలీసులు చేదించారు. సోమవారం కోహీర్ పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జహీరాబాద్ సిఐ తోట భూపతి, కోహీర్ ఎస్ఐ సురేష్‌లు హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సిఐ కథనం ప్రకారం... ఈ నెల 21వ తేదీన తన సోదరుడు శ్రీకాంత్ హత్యకు గురయినట్లు లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేసిన పోలీసులు హత్య కేసును చేధించి హత్య చేసింది హత్యకు గురయిన శ్రీకాంత్ స్నేహితులుగా గుర్తించామన్నారు. జహీరాబాద్ పట్టణానికి చెందన కె శ్రీకాంత్‌ను స్నేహితులైన కోహీర్ మండలంలోని మాచిరెడ్డిపల్లికి దావత్ చేసుకునేందుకు స్నేహితులైన మహమ్మద్ ఇసాముద్దీన్ (35), మహమ్మద్ అమీర్ (29)లు పిలుపు మేరకు ఈ నెల 20వ తారీఖు రాత్రికి శ్రీకాంత్ మాచిరెడ్డిపల్లికి వెల్లి దావత్ చేసుకున్నారన్నారు. మృతుడు శ్రీకాంత్ మద్యం సేవించేందుకు నేరస్తులైన ఇసాముద్దీన్, అమెర్‌లను డబ్బులు డిమాండ్ చేస్తూ ఉండే వాడని, డబ్బులు ఇవ్వకుంటే బెదిరించడం, బూతు మాటలు తిట్టడం, పండ్ల వ్యాపారం చేయవద్దని హెచ్చరిస్తూ ఉండే వాడని, పాత కక్షలను దృష్టిలో పెట్టుకుని పథకం ప్రకారం శ్రీకాంత్‌ను మాచిరెడ్డి పల్లికి రప్పించి మద్యం తాగించి బీర్ బాటిల్‌తో దాడి చేసి హత్య చేసినట్లు పేర్కొన్నారు. నేరస్తుల నుంచి సెల్ ఫోన్, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకుని ఇరువురిని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ, ఎస్ఐలు పేర్కొన్నారు.

## మళ్లీ కురిసిన అకాల వర్షం.. తడిసిన ధాన్యం



అకాల వర్షంతో తడిసిన ధాన్యం

**నంగునూర్, మే 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసిన ధాన్యం తడిసిపోయింది. అరబెట్టినా ధాన్యం తడవడంతో రైతులు అందోళన చెందుతున్నారు. గంట సేపు భారీ వర్షం పడింది. దీంతో వర్ష ం ధాటికి నిల్వ ఉంచిన ధాన్యం కొట్టుకుపోయింది. గాలి దూమరంతో కురిసిన వానతో తెంపేందుకు సిద్దంగా ఉన్న మామిడికాయులు నేలరాలాయి. గాలికి చెట్లు విరిగాయి. కూరగాయల పంటలకు కూడా నష్టం వాటిల్లింది. ఉరుములు, మెరుపులతో బలమైన గాలి రావడంతో కరెంటు సరఫరాకు అంతరాయం కల్గింది. ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు.

## ప్రమాదవశాత్తు రైస్‌మిల్‌లో చెలరేగిన మంటలు



విజయలక్ష్మీ రైస్ మిల్‌లో చెలరేగుతున్న మంటలు

**నంగునూర్, మే 22, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని విజయలక్ష్మీ ఇండస్ట్రీలో సోమవారం చోటు చేసుకుంది. ఇండస్ట్రీలోని గన్ని బ్యాగులకు మంటలు అంటుకోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల సమాచారంతో సకాలంలో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. అగ్ని ప్రమాదంలో 600 సంచులు కాలిపోయాయి. రాజగోపా ల్‌పేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొనికేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## ఉమాలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మదన్‌రెడ్డి, సునితాలక్ష్మారెడ్డి

**వెల్దుర్తి, మే22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో లోక కళ్యాణార్థం గ్రామ ప్రజలకు సమస్థ భక్త జనులకు సకల సంపదనలు, ఆయురారోగ్యాలు సిద్ధింపజేయాలని ఉమా ధర్మలింగేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్ట ఉత్సవాన్ని నిర్వహించారు. గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి భక్తులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. వేద పండితులు నారాయశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆలయాలు ప్రశాంతతకు దోహదపడతాయన్నారు. ప్రజలు భక్తి చింతనతో ఆలయాలను సందర్శించి సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శంకర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్ గౌడ్, నాయకులు కృష్ణాగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, మైసయ్య, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఉమాలింగేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి



డాక్టర్ రమేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## ఆశా వర్కర్లకు నిర్వహించే పరీక్షను వెంటనే రద్దు చేయాలి

**కొల్చారం, మే22 ప్రభాతవార్త:** ఆశా వర్కర్లకు ప్రభుత్వం నిర్వహించే పరీక్షను వెంటనే రద్దు చేయాలని, వారికి పారితోషకాన్ని 18 వేల రూపాయలకు పెంచి అమలు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రమైన కొల్చారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి రమేష్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోఆధికారి కె. నర్సమ్మ మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశా వర్కర్లు పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని, మాతా శిశు మరణాలు తగ్గించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్రం పోషిస్తున్నారన్నారు. ఎంత పని చేసినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లకు మాత్రం కనీస వేతనం అమలు చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారన్నారు. పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత వంటి సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆశాలకు పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణత సాధించిన ఆశా వర్కర్లను ఇంటికి పంపాలని నిర్ణయం చేసిందని, ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. ఆశా వర్కర్లు నిర్వహించే 32 రకాల రిపోర్టులకు రిజిష్టర్లు వెంటనే ప్రింట్ చేసి ఇవ్వాలన్నారు. ఈ నెల 29వ తేదీన డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు జిల్లాలోని ఆశా వర్కర్లు అందరూ తప్పకుండా హాజరు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## చాకరిమెట్ల దేవస్థానానికి రూ.8 లక్షల ఆదాయం

**శివ్వంపేట, మే22 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్య క్షేత్రమైన శివ్వంపేట మండలం చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద సోమవరం కొబ్బరియాలు, పూజా సామాగ్రి దుకాణాల బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో పాల్గొన్న మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన రాజిపేట నర్సింలు 8 లక్షల 11 వేల రూపాయలు చెల్లించి దుకాణాలను కైవసం చేసుకున్నారు. దీనివల్ల చాకరిమెట్ల దేవాలయానికి 8 లక్షల రూపాయల ఆదాయం సమకూరినట్లయింది. ఈ వేలంపాటలో ఆరుగురు వ్యక్తులు పాల్గొనగా నర్సింలు ఈ దుకాణాలను కైవసం చేసుకున్నాడు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శివరాజ్, పరిశీలకులు వి. రంగారావు, దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, కార్య నిర్వహణాధికారి సార శ్రీనివాస్, సర్పంచి బాలమణి నరేందర్, ఎంపీటీసీ సభ్యులు నువ్వుల దశరథ, స్థానిక నాయకులు నారాయణరావు, భిక్షపతిరావు, వీరస్వామి, కల్లూరి రాజు, భీమనపల్లి మురళి, వజ్జ రాములు, సీనియర్ జర్నలిస్టు ఇసుగారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌కు రూ.10 వేల సహాయం అందజేత

**శివ్వంపేట, మే22 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం తుక్యా గిరిగిన తండాలో నిర్వహించ తలపెట్టిన క్రికెట్ టౌర్నమెంట్ నిర్వహణకు గాను అక్కడి యువత కోరిక మేరకు స్పందించిన జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త సోమవారం తన స్వగృహంలో 10 వేల రూపాయల సహాయాన్ని నిర్వాహకులకు అందజేశారు.

**రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత**

శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన గోమారం పెంటయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త ఆయన నివాసంలో బాధిత కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఇదే గ్రామానికి చెందిన పెద్దకోళ్ల భూమయ్య అనారోగ్యంతో బాధపడుతున్న దృష్ట్యా వారి కుటుంబానికి కూడా 5 వేల రూపాలయ ఆర్థిక సహాయం అందజేశారు. సర్పంచి పత్రాల శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్. పద్మ వెంకటేష్, వార్డు సభ్యులు వంజరి కొండల్, పోచాగౌడ్, పంబాల సంతోష్, కె. లక్ష్మీనారాయణ, నాయకులు ఖదీర్, ముద్దగళ్ల రాజు తదితరులు ఉన్నారు.

## బాలాలయంలో సీతారాముల విగ్రహాల ప్రతిష్ట



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**పెద్దశంకరంపేట, మే22 ప్రభాతవార్త:** పెద్దశంకరంపేటలోని రామాలయం పునర్నిర్మాణంలో భాగంగా సోమవారం నూతనంగా నిర్మించిన బాలాలయంలో సీతారాములు, లక్ష్మణ, భరత, శత్రజ్ఞ, ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రతిష్టించారు. ఉదయం నుండి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛరణలతో సుదర్శన హోమం, అభిషేకాలు, కలశ పూజ తదితర ప్రత్యేక పూజలు చేశారు. నూతన రామాలయ పనులను తొందరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు, ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీ పంతులు, కమిటీ బాధ్యులు రాగం సిద్దేశ్వర్, దాదిగారి గంగాధర్, కందుకూరి నర్సింలు, కందుకూరి రవీందర్, రామచంద్రచారి, అనిల్, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గాలివానకు నేలకూలిన కోళ్ల ఫారం



గాలివానకు నేలకూలిన కోళ్ల ఫారం

**వెల్దుర్తి, మే22 ప్రభాతవార్త:** ఆదివారం రాత్రి వాతావరణంలో ఒక్కసారిగా మార్పు వచ్చి ప్రకృతి భీభత్సం సృష్టించింది. ఒక్కసారిగి ఉరుములు మెరుపులతో గాలివాన రావడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఆందోళన చెందారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి కన్నెర్ర చేయడం రైతన్నలకు కన్నీటిని మగిలిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని దామరాంచ గ్రామంలో గాలివాన భీభత్సానికి అదే గ్రామానికి చెందిన రైతు భగవాన్‌రెడ్డి కోళ్ల ఫారంపై వృక్షం పడటంతో కోళ్ల ఫారం పూర్తిగా నేలమట్టమైంది. అందులో 5 వేల కోళ్లు ఉండటంతో సుమారు సగానికి పైగా కోళ్లు మృత్యువాత పడ్డాయని రైతు భగవాన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించడం జరిగింది. సుమారు 15 లక్షల వరకు నష్టం జరిగిందని రైతు భగవాన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం స్పందించి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని రైతు భగవాన్‌రెడ్డితో పాటు గ్రామస్థులు కోరుతున్నారు.

## అంధత్వా నివారణ కోసమే కంటి వెలుగు: ఎమ్మెల్సీ

**కొండపాక, మే 22, ప్రభాతవార్త**

గ్రామాల్లో ప్రజల అందత్వ నివారణ కోసం రెండవ విడత కంటి వెలు గు కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని మెదక్ ఎమ్మెల్సీ యాద వరెడ్డి అన్నారు. సోమవారం కుకునూరుపల్లి మండలంలోని తిప్పారం లో కంటి వెలుగు కార్యక్రమాన్ని రైతు బంధు సమితిరాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్, సర్పంచ్ కర్ర లక్ష్మితో కలసి ప్రారంభించారు.అనంతరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కర్ణాకర్ ఎమ్మెల్సీ, దేవి రవీందర్‌తోపాటు బిఆర్ఎస్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. రైతు బంధు మండల కో ఆర్డినేటర్ ర్యాగళ్ల దుర్గయ , సర్పంచులు తాడెం దశర థం, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## మిని స్టేడియం ఒపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయాలి

**కొండపాక, మే 22, ప్రభాతవార్త**

యువత ఆరోగ్యం కోసం అన్ని గ్రామాల్లో ఒపేన్ జిమ్‌లను, మండల కేంద్రంలో మిని స్పోర్ట్స్ స్టేడియంను మంజూరి చేయాలని ఎంపిటిసిల మండల ఫోరం అద్యక్షుడు చింతల సాయిబాబా గడా అధికారిని కోరారు. సోమవారం గజ్వేల్‌లో మెదక్ ఎమ్మె ల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి గడా అధికారి ముత్యంరెడ్డిలను కలిసి మర్పడ్గ ఎంపిటిసి పత్తి అంజనేయులు, జప్తినాచారం సర్పంచ్ ముస్త్యా ల కనకయ్యతో కలసి వినతి పత్రం అందించారు.

## వరకట్న వేధింపులతో మహిళ ఆత్మహత్య

**ములుగు, మే 22 (ప్రభాతవార్త):** మద్యానికి బానిసైన భర్త భార్యను కట్నం కోసం మానసికంగా, శారీరకంగా హింసించడంతో భార్య ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ములుగు మండల పరిధిలోని బండనర్సంపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. ములుగు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుంటోని గీత(36)ను 19 సంవత్సరాల క్రితం బండనర్సంపల్లికి చెందిన దేవేందర్‌కు ఇచ్చి వివాహం జరిపించారు. వివాహం సమయంలో రూ.10 లక్షల వరకు కట్న కానుకలు ఇచ్చారు. వీరి సంసారం సాఫీగా సాగగా వీరికి కూతురు వైష్ణవి, కొడుకు భానులు ఉన్నారు. పెళ్ళయిన కొద్ది రోజులకు దేవేందర్ మద్యానికి బానిసై గీతను అదనపు కట్నం తీసుకురావాలని వేధించడం మొదలుపెట్టాడు. దీంతో వేధింపులను భరించలేక తల్లిగారి ఇంటి నుండి డబ్బులు తీసుకువచ్చి ఇవ్వగా అవి ఖర్చు పెట్టుకొని మళ్ళీ డబ్బులు తీసుకురావాలంటూ వేధించడం మొదలుపెట్టాడు. ఆ వేధింపులను తాళలేక జీవితంపై విరక్తిచెందిన గీత వారి పొలం వద్ద ఉన్న వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతురాలి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ములుగు పోలీసులు తెలిపారు.

## అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండ

**-ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి**



పద్మశాలి సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్

**ములుగు, మే 22 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తూ కులాల వారీగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. ములుగు మండలం సింగన్నగూడ, కొక్కొండ గ్రామాలలో మార్కండేయ పద్మశాలి సంఘం భవనానికి రూ.22 లక్షలు, గౌడ సంఘం భవనానికి రూ.20 లక్షలు మంజూరు కాగా వాటి నిర్మాణానికి డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, వంటిమామిడి ఏఎంసి చైర్మన్ జహంగీర్, ఎంపిపి అధ్యక్షురాలు లావణ్య అంజన్‌గౌడ్, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు బాలకృష్ణ, బండ్ల గణేష్, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందట్ల స్వామితో కలిసి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో బడుగు బలహీన వర్గాలను పట్టించుకునే నాథుడే ఉండే వారు కాదని, కులవృత్తులను నమ్ముకొని జీవనం గడిపే వారు ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ కులవృత్తులను కాపాడేందుకు అన్ని విధాలుగా చర్యలు చేపట్టి వారి అభివృద్ధికై ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్, నాయకులు అర్జున్‌గౌడ్, అంజన్‌గౌడ్, ఉపసర్పంచ్ స్వామిగౌడ్, రాజేందర్‌రెడ్డి, అఖిల భారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి సుధాకర్, పద్మశాలి సంఘం సభ్యులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## డిఈఓకు వినతిపత్రం అందజేత



డిఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

**వర్గల్, మే 22 (ప్రభాతవార్త):** సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డిని సోమవారం వర్గల్ మండల జెడ్‌పిటిసి బాలమల్లు యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేష్‌గౌడ్, బిసిసెల్ అధ్యక్షుడు మురళీగౌడ్‌లు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గల్ మండలకేంద్రంలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం 10వ తరగతి వరకు మాత్రమే ఉండడంతో అందులో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని తెలిపారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కళాశాల స్థాయికి పెంచాలని డిఈఓను కోరినట్లు పేర్కొన్నారు. దీనిపై డిఈఓ సానుకూలంగా స్పందించి మంజూరుకు కృషి చేస్తానని తెలిపినట్లు వారు తెలిపారు.


## విత్తనాల ఫ్యాక్టరీని పరిశీలించిన టాస్క్‌ఫోర్స్ అధికారులు



విత్తనాల ప్యాక్టరీని పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

**వెల్దుర్తి, మే22 ప్రభాతవార్త:** మాసాయిపేట మండలం హకీంపేట గ్రామంలో గల తినక అగ్రి సొల్యూషన్స్ ఫ్యాక్టరీలో సోమవారం విత్తనాల రికార్డులు, స్టాక్‌ను పరిశీలించడం జరిగిందని ఏవో రాజశేఖర్ తెలిపారు. కమీషనర్ కార్యాలయం నుండి టాస్క్‌ఫోర్స్ టీమ్ వారు ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగా నాణ్య మైన విత్తనాలను సరఫరా చేయాలని సూచించారు. రికార్డులను రోజు వారిగా అప్‌డేట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ పద్మజ, పృథ్వీరాజ్, ఎస్ఐ మల్లారెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు

## కబడ్డీలో రెండవ స్థానంలో వెల్దుర్తి



బాలికలను అభినందిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

**వెల్దుర్తి, మే22 ప్రభాతవార్త:** సీఎం కప్ క్రీడల్లో భాగంగా జిల్లా స్థాయిలో జరిగిన క్రీడల్లో వెల్దుర్తి మండలానికి చెందిన బాలికలు కబడ్డీలో రెండవ స్థానంలో గెలుపొందడం జరిగిందని పీడీ ప్రతాప్‌సింగ్ తెలిపారు. సోమవారం గెలుపొందిన బాలికలను అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ అభినందించారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన జెడ్పీటీసీ

**వెల్దుర్తి, మే22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామాయపల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక జెడ్పీటీసీ రమేష్‌గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచి నారాయణ, నాయకులు శ్రీనివాస్‌గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పెద్ద గొల్లపల్లిలో ముగిసిన హనుమాన్ దేవాలయ అష్టమ వార్షికోత్సవ వేడుకలు



**శంషాబాద్ మే22,ప్రభాతవార్త :**
పెద్దగొల్లపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం ఆవరణలో గత మూడు రోజులుగా జరుగుతున్న అష్టమ వార్షికోత్సవ వేడుకలు సోమవారంతో ముగిశాయి.వేడుకల్లో భాగంగా నిర్వహించిన రుద్ర హోమంతో గ్రామంలో శివనామ స్మరణ జరిగింది.శ్రీ హనుమాను దేవస్థానం అష్టమ వార్షికోత్స వ వేడుకల్లో భాగంగా రెండవ రోజు గోపూజ మంటపదేవతా పూజలు నిర్వహించారు.అనంతరం రుద్ర హోమం నిర్వహించారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ జిట్టెసిద్దులు,ఆలయ ధర్మకర్త సరితా దేవి అనిల్ కుమార్,గ్రామ ప్రముఖులు రుద్ర హోమంలో పాల్గొన్నారు.వేద పండితుల సమక్షంలో నిర్వహించిన రుద్ర హోమంతో గొల్లపల్లి గ్రామం మొత్తం శివనామ స్మరణతో మారుమ్రోగింది.రుద్ర హోమం అనంతరం మహా మంగళ హారతి సోమవారం గోపూజ,మూలమూర్తుల అభిషేకం ,అవాహిత దేవతల అర్చనలు వేద పారాయణం సువాసినీలతో కుంకుమార్చన నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు భోజన వసతులు కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు నరసింహ రెడ్డి,చంద్ర చారి ,సాకలి యాదయ్య,బునేటి వెంకటేష్ పసుపుల పాండు,టంగుటూరి బాబు మంచాల,భిక్షపతి చాకలి బాలయ్య,రామాచారి,నరేందర్,భాస్కర్,బాల్ రెడ్డి,బాలరాజు గౌడ్,నవీన్, నరసింహ,దశరథ్,తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**-ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి**



అకాల వర్షాలతో దెబ్బతిన్న బొప్పాయి తోటను పరిశీలిస్తున్న సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, మే 22, ప్రభాతవార్త:**
అకాల వర్షాలతో చేతికొచ్చిన పంటను నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆరుట్ల గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువ్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం అకాల వర్షాలతో దెబ్బతిన్న బొప్పాయి తోట,వరి తదితర పంటలను వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన ఆడెపు నర్సింహ్మకు చెందిన రెండు ఎకరాల బొప్పాయి తోట మరో రెండు రోజుల్లో చేతికొచ్చె పంట ఈ వర్షాలతో పూర్తిగా నష్టపోయిందని ఆయనకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఆదేవిదంగా మండలం పరిధిలోని అన్ని గ్రామల్లో రైతులు తీవ్రంగా పంట నష్టపోయాలని వారికి నష్టపరిహారం చెల్లించి ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లింగస్వామి,ఉపసర్పంచ్ పాండాల జంగయ్య,ఎంపిటిసి చీరాల రమేష్, రైతు సంఘం నాయకులు చిందం రఘుపతి,జానిపాష, జంగయ్య, చంద్రయ్య,ప్రవీణ్ తదితరలున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి మే22,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన వద్దే ఎంకమ్మ మరణించడంతో వారి కుటుంబాన్ని సర్పంచ్ చంద్రయ్య పరామర్శించి మనోధైర్యం చెప్పారు.అనంతరం ఆర్థిక సహాయంగా 2వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బోదాసు జంగయ్య,దుడు మల్లయ్య,పర్వత్ రెడ్డి,వడ్డే కృష్ణయ్య,లక్ష్మీనారాయణ, మల్లారెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ కార్డుకు ఆధార్-అనుసంధానం చేసుకోండి

**తలకొండపల్లి మే22,ప్రభాతవార్త :**
మండలంలోని ఓటర్స్ అందరూ తమ ఓటర్ కార్డుకు ఆధార్ కార్డులను అనుసంధానం చేసుకోవాలని తలకొండపల్లి తహసీల్దార్ కృష్ణ కోరారు. ఒకే ఇంటి నెంబర్‌తో 6మంది పైచిలుకు ఓటర్‌నస ఉన్న ఆ ఇంటిలో నివసిస్తున్నారా లేదా అని విచారణ చేయడం జరిగినది.మండలంలో143 మందికి చెందిన ఇంటి నెంబర్స్ తప్పుగా ఉన్నాయని అవి మార్చడానికి తమ యొక్క ఆధార్ కార్డును తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.అదేవిధంగా వారంలో ఒక్కసారి అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహిస్తామని ఈ సమావేశానికి అన్ని పార్టీల నాయకులు రావాలని తహసీల్దార్ కోరారు.


## నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీని కలిసిన శ్రీనివాస్ యాదవ్



**తలకొండపల్లి మే22,ప్రభాతవార్త :**
నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ మనోహర్‌ను సోమవారం తలకొండపల్లి మాజీ ఎంపిపి,బిఆర్ఎస్ సీనియన్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ కలిశారు.ఈ సందర్భంగా ఎస్పీ మనోహర్‌కి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాగర్‌కర్నూల్ ఎస్పీగా సేవలందించడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో మరింత ఉన్నత పదవులు చేపట్టాలని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గట్టుఇప్పలపల్లి సర్పంచ్ జయ్యమ్మ వెంకటయ్య,మాజీ ఎంపిటిసి యాదయ్య,నాయకులు కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

## దైవ చింతన అలవర్చుకోవాలి

**జిల్లెడు చౌదరిగూడ, మే 22,(ప్రభాతవార్త):**
సమాజంలో ప్రతి ఒక్కరు దైవ చింతన అలవర్చుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గోవులబండ తాండాల్లో నూతనంగ ఏర్పాటు చేసిన దేవాలయ గజస్థంబ ఏర్పాటు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నూతన దేవాలయాల ఏర్పాటు ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. ప్రతి రోజు దేవాలయంలో పూజలు నిర్వహించాలని ఆయన పెర్కొన్నారు. గ్రాస్తులు ప్రతి రోజు దైవ ధర్శనం చేసుకోవడం వల్లన మనస్సు ప్రశాంతంగ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్, తదితరులు పాల్గొన్నారు.



గజస్థంభ పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## కమిషనర్ సాబేర్ అలీ హయాంలో జరిగిన టాక్స్ కుంభకోణంపై విచారణ జరిపించాలి : సంజయ్ యాదవ్

**శంషాబాద్ మే22,ప్రభాతవార్త :**
శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలో నూతనంగా జరుగుతున్న నిర్మాణాలకు డోర్ నెంబర్లు కేటాయింపు ట్యాక్స్ విధింపులు జరుగుతున్న అవకతవకలపై విచారణ జరపాలని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కౌన్సిలర్ సంజయ్ యాదవ్,అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు ఫిర్యాదు చేశారు.సోమవారం శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేవంలో టిపిసిసి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ...హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారికి ఇరువైపులా జరిగిన కట్టడాలకు ఇంటి నెంబర్లు కేటాయిండంతో పాటు వాటికి టాక్స్‌ను విధించడంలో అప్పటి కమిషనర్ సాబీర్ అలీ పెద్ద ఎత్తున్న కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించారు.నిర్మాణాలు జరిగిన ప్రాంతాల్లో ఉన్న రిజిస్ట్రేషన్ వేల్యూను బట్టి టాక్స్ విధించాల్సి ఉంటుందని కాని అధికారులు మాత్రం పెద్ద ఎత్తున చేతివాటం ప్రదర్శించారని వారు ఆరోపించారు.200గజాల్లో ఇల్లు నిర్మించుకునే పేదవారికి 20వేల నుండి లక్ష రూపాయల వరకు టాక్స్ విధిస్తున్న మున్సిపల్ అధికారులు వాణిజ్యపరంగా నిర్మించిన బాడా బాడా కట్టడాలకు తక్కువ మొత్తంలో టాక్స్ విధించడంలో మతలబు ఎంటనే ప్రశ్నించారు.సాతంరాయి వద్ద నుండి శంషాబాద్ వరకు జాతీయ రహదారి పక్కన ఒక్కొక్క షెడ్డు ఎకరం విస్తీర్ణంలో నిర్మించనప్పటికి వాటికి టాక్స్‌ను అతి తక్కువగా విధించారని దీనితో మున్సిపల్ ఆదాయానికి ఏటా దాదాపు 60లక్షల రూపాయలు గండి కొడుతున్నారని సంజయ్ యాదవ్ నరేందర్ ఆరోపించారు.దీంతో పాటు పలు ఫంక్షన్ హాల్లో సైతం ఇదేవిధంగా జరుగుతున్నాయని లక్షల్లో ట్యాక్స్ రావాల్సి ఉండగా కేవలం నామమాత్రపు వసూలు చేస్తున్నారని బాడా బాబులకు టాక్స్ మాఫీ చేయడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.దీనిపై విచారణ జరపాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.విలేకరుల సమావేశంలో మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చింతనూరి శేఖర్ గుప్తా,మైనార్టీ నాయకుడు నసీరుద్దీన్,మంచెర్ల అశోక్, చందు ఇమ్రాన్,సాత్విక్ ప్రసాదరాజు,తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

# డయాలసిస్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచన**



చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, మే 22, ప్రభాతవార్త**
చేవెళ్ల నియోజకవర్గ ప్రజల సౌకర్యం కోసం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ అసుపత్రిలో ఏర్పాటు చేసిన దయాలసిస్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య సూచించారు.సోమవారం చేవెళ్ల ప్రభు త్వ అసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంబించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మేల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలను ఏప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చిన తీర్చేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామన్నారు. నియోజకవర్గ ప్రజలు చేవెళ్లలోని డయాలసిస్ సెంటర్‌ను ఉపయోగించుకోవాలన్నారు. ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు సిదంగా ఉన్నామన్నారు. పేద ప్రజలకు వైద్యంను ఉచితంగా అందించేడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, జడ్‌పిటిసి మర్పల్లి మలతీ, నాయకులు మల్గారి రమణారెడ్డి,వెంకటేష్, సర్పంచ్ మోహన్‌రెడ్డి, చేవెళ్ల మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్గని నరేందర్‌గౌడ్, మండల పార్టీ జాయింట్ కార్యదర్శి ఉరడి రాంప్రసాద్, చేవెళ్ల నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ అద్యక్షుడు గుడిపల్లి రవీకాంత్‌రెడ్డి, విద్యార్ది విభాగం నియోజకవర్గం అద్యక్షుదుని అత్తెల్లి రాఘవేందర్‌రెడ్డి,నియోజకవర్గ సోషల్ మిడియా అద్యక్షుడుగా పోట్ట దయాకర్‌లు పాల్గోన్నారు.

## అంబేద్కర్,జగ్జీవన్‌రామ్‌ల విగ్రహాలకు విరాళం



అంబేద్కర్ సంఘం నాయకులకు విరాళం ఇస్తున్న షాపూరం మాణిక్యం

**మొయినాబాద్, మే 22, ప్రభాతవార్త :**
అంబేద్కర్, జగ్జీవన్‌రామ్‌లాంటి, మహనీయలు లేకుంటే మనుషుల మనుగడ ఎంతో కష్టంగా మారేదని, అంబేద్కర్ రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగాలకు ఆదర్శమని షాపూరం మాణిక్యం అన్నారు. మొయినాబాద్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు ఈ దేశంలో శ్రామీకులకు, అనిచివేతకు గురైన ప్రజల పక్షాన నిలబడిని బాబు జగ్జీవన్ రామ్‌ల విగ్రాహాల ఏర్పాటు కోసం, రెడ్డిపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ప్రసిడెంట్ కుమార్ కు 50వేల రూపాయల విరాళాలను అందించారు, ఈ సందర్బంగా షాపూరం మాణిక్యం (మల్లయ్య,) మాట్లాడుతూ మహనియుల విగ్రహాలతో పాటు వారి ఆశయాలను ముందుకుతీసుకేళ్లాలని ఆయన కోరారు. మహనీయుల విగ్రహాల కోసం దాతలు పెద్ద ఎత్తున ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.బి.వి.పి రాష్ట్ర నాయకులు, షాపూరం శ్రీకాంత్, రెడ్డిపల్లి గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు ప్రిసిడెంట్, కుమార్, ఎర్ర యాదయ్య, గడ్డం అశోక్, రాజు, చిలుకూరి శేఖర్, అశోక్, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయానికి విరాళం

**శంకర్‌పల్లి మే22,ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయం స్వామి వారి విగ్రహానికి ఆభరణాల నిమిత్తం మాలింగాపురం గ్రామానికి చెందిన ఎం శ్రీనివాస్ అన్నపూర్ణ దంపతులు ఆభరణాల కోసం లక్ష రూపాయల నగదు ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దండు మోహన్ పాత ప్రవీణ్ కుమార్,విశ్వేశ్వర్ పాండురంగారెడ్డి శ్రీనివాస్,జంగయ్య,వినోద్ పాల్గొన్నారు.

## భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారంగా చేపట్టడం సంతోషకరం

**- ఆర్డీఓ కార్యాలయం అధికారుల చేతుల మీదుగా గోడపత్రిక విడుదల**



గోడపత్రికలను విడుదల చేస్తున్న జన విజ్ఞాన వేదిక ఉద్యమ సంఘం సభ్యులు, అధికారులు

**షాద్‌నగర్, మే 22, (ప్రభాతవార్త) :**
తెలంగాణ వైతాళికుడైన భాగ్యరెడ్డివర్మ 135వ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జీఓ జారీ చేయడం చాలా సంతోషంగా ఉందని సోమవారం జనవిజ్ఞాన వేదిక ప్రజాసైన్స్ ఉద్యమ సంఘం నాయకులు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో అధికారులతో కలిసి భాగ్యరెడ్డివర్మ కృషిని తెలియజేసే గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు జనవిజ్ఞాన వేదిక సభ్యులు మాట్లాడుతూ... హైదరాబాద్‌లో సుమారు 26 దళిత బాలికల పాఠశాలను ఏర్పాటు చేయడంలో భాగ్యరెడ్డివర్మ కృషి వెలకట్టలేనిదని అన్నారు. అదేవిధంగా జోగినీ, దేవదాసి వ్యవస్థల నిర్మూలన కోసం అలుపెరుగని పోరాటాలు చేశారని వారు గుర్తు చేశారు. హేతువాద, శాస్త్రీయ భావజాల వ్యాప్తి కోసం పాటుపడి, బాల్యవివాహాల నిరోధం కోసం కృషి చేశారన్నారు. అదేవిధంగా మధ్యపాన వ్యతిరేక, అంటువ్యాధుల నిర్మూలన కై నిర్విరామంగా పోరాటాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి వెంకట రమణ, షాద్‌నగర్ డివిజన్ కార్యదర్శి రజాక్ తదితరులు పాల్గొన్నారు.

### మల్కిజ్‌గుడలో కత్తులతోబేదిరించి మహిళ మంగళసుత్రం చోరి

**యాచారం,మే22,ప్రభాతవార్త :** పోలం పనులుచేస్తుండగా మహిళను బేదిరించి పుస్తేలతాడు దోంగిలించిన సంఘటన యాచారం పోలిసుస్టేషన్ పరిదిలో సోమవారం చోటుచేసుకుంది.పోలిసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిదిలోని మల్కిజ్‌గుడ గ్రామానికి చెందిన వరిక్కుప్పల జంగమ్మ('55)భర్త రామచంద్రయ్య,వృత్తి వ్యవసాయం, గ్రామంలోని బీరప్ప గుడి సమిపంలోని వ్యవసాయ పోలంలో పనులు చేసుకుంటున్న జంగమ్మ వద్దకు ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి గడ్డికావాలని అడిగారు,తనకు తెలియదని చెప్పగా అక్కడ కోంది సేపు ఉన్న వారు అమే పశువుల పెడ తీస్తున్న సమయంలో కత్తు లతో బేదిరించి మూడు తులాల పుస్తేల తాడు లాక్కోని అక్కడి నుండి పారి పోయారని తెలిపారు. దుండగులలో ఒక్కడు సుమారు 35 సంత్సరాలు నిలిరం గు చోక్క,మరో వ్యక్తి 50 సంత్సరాలు బూడిద రంగు చోక్క ధరించినట్లు అనవా ల్లు తెలిపారు.ఈ మేరకు కేసునామోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు పోలిసులు తెలిపారు.

## కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామి ఆలయ నూతన ధర్మకర్తల కమిటీ ప్రమాణస్వీకారం

**-పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి**



కీసరగుట్టలోని శ్రీభవాని రామలింగేశ్వరస్వామి ఆలయ నూతన ధర్మకర్తల కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేయగా, పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి,ఆలయ చైర్మన్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు

**కీసర, మే 22, ప్రభాతవార్త**
కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆ ఆలయ నూతన ధర్మకర్తల కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. సోమవారం కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామి వారిని రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డిలు విచ్చేసి దర్శించుకున్నారు. ప్రమాణస్వీకార కార్యక్రమం సందర్భంగ వారు పాల్గొన్నారు. అదే విధంగ ఆలయ నూతన ధర్మకర్తల కమిటీ సభ్యులు కూడ శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఆ తరువాత ఆలయ అధికారులు ఆలయ నూతన ధర్మకర్తల కమిటీ సభ్యులచేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కీసరగుట్ట ఆలయ చైర్మన్‌తో పాటు ఇఓ, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ప్రమాణస్వీకారం చేసిన నూతన ధర్మకర్తల కమిటీ సభ్యులను మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డిలు అభినందించారు.

## ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ

**శామీర్‌పేట, మే 22, ప్రభాతవార్త :** శామీర్‌పేట మండల విద్యా అధికారి కార్యాలయం (మండల విద్యావనరుల కార్యాలయం)లో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగ అందిస్తున్న పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, మండల జడ్పీటిసి సభ్యురాలు ఎం.అనితలాలయ్యలు పంపిణీ చేసి ప్రారంభించారు. ఆమెతో పాటు ఎంఇఓ వసంత కుమారి కూడ పాల్గొన్నారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచిగ చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని వారు సూచించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత విద్యను చదివి మంచి ప్రయోజకులు కావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎంఇఓ వసంతకుమారి, బొమ్మరాసిపేట్ జడ్పీహెచ్‌స్ స్కూల్ నుంచి రాజు, చంద్రశేఖర్, సిఆర్‌పి గోవర్ధన్‌చారి, సుజాత, స్వప్న, పాల్గొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో నీటిలో మునిగి యువకుడు మృతి

**-క్వారీనీటిగుంతలో మహేశ్ మృతదేహం లభ్యం**

**-కొడుకు మృతిపై తల్లి అనుమానం**

**ఘట్‌కేసర్, మే 22, ప్రభాతవార్త:**
అనుమానాస్పదస్థితిలో ఓ యువకుడు క్వారీనీటిగుంతలో మునిగి మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..నేరెడ్‌మెట్ వినాయక్‌నగర్‌కు చెందిన అంకిరెడ్డి మహేశ్ (23) మరో నలుగురు స్నేహితులతో కలిసి ఆదివారం ఈత కోసం ఘట్‌కేసర్ ఓఆర్‌ఆర్ టోల్‌ప్లాజా సమీపంలో సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న క్వారీనీటి గుంత వద్దకు వచ్చారు. ఈక్రమంలో మహేశ్ నీటిలో మునిగిపోవడంతో స్నేహితులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు చేరుకొని వివరాలు సేకరించారు. మహేశ్‌తో పాటు నేరెడ్‌మెట్ వినాయక్‌నగర్‌కు చెందిన ఎండి.సమీర్ (17), కె.నయన్‌రాజ్ (14), కె.రోహిత్ (15), సయ్యద్ జాఫర్ (22)లు క్వారీ గుంత వద్దకు ఈతకు వచ్చినట్లు సీఐ తెలిపారు. మధ్యాహ్నం 2:30 గంటలకు మహేశ్ నీటిలో గల్లంతైనట్లు అతని స్నేహితులు చెప్పడంతో ఘట్‌కేసర్ పోలీసులు ఫైర్‌సర్వీస్ సిబ్బంది, డిఆర్‌ఎఫ్, జిహెచ్‌ఎంసీ టీమ్‌ను ఘటనా స్థలానికి రప్పించి గల్లంతైన మహేశ్ కోసం నీటిలో గాలింపు చేపట్టారు. ఆదివారం రాత్రి వరకు డిఆర్‌ఎఫ్ బృందం క్వారీగుంత నీటిలో గాలింపు చర్యలు చేపట్టినప్పటికి మహేశ్ ఆచూకి లభించకపోవడంతో తిరిగి సోమవారం ఉదయం తిరిగి గాలింపు జరిపారు. ఎట్టకేలకు మహేశ్ నీటిలో గల్లంతైన రెండోరోజు మృతదేహాన్ని డిఆర్‌ఎఫ్ బృందం గుర్తించి బయటకు తీశారు. ఈకేసులో మహేశ్ మిత్రులు నలుగురిని అదుపులోకి తీసుకొని పోలీసులు ప్రశ్నించారు. కాగా మహేశ్ గత 3 నెలలుగా కిరాణ దుకాణం నిర్వహిస్తున్నాడని కుటుంబసభ్యులు తెలిపారు. కాగా మహేశ్ మృతిపై అతని తల్లి లక్ష్మి అనుమానం వ్యక్తం చేసింది. తన కుమారుడిని సయ్యద్ జాఫర్ ఇక్కడికి తీసుకువచ్చి నీటిలో ముంచి చంపివేశారని ఆమె ఆరోపించింది. గత వారం రోజుల క్రితమే మహేశ్ పెళ్లి వ్యవహారంలో మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడని ఆమె పేర్కొంది. మహేశ్ మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టమ్ అనంతరం ఘట్‌కేసర్ ఎస్ఐ శివకృష్ణ కుటుంబసభ్యులకు శవాన్ని అప్పగించారు. మృతుడు మహేశ్ స్నేహితులు, వారి కుటుంబసభ్యులు గత రెండు రోజులుగా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌కు వస్తుండటంతో పోలీసులు వారిని వివరాలు సేకరించి విచారిస్తున్నారు. ఆదివారం మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు శవం లభ్యం కావడం, కుటుంబసభ్యుల ఆరోపణలతో అనుమానాస్పదమృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

## కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

**-ఎంపిపి కమ్లిమొత్యనాయక, జడ్పీటిసి దశరథ్ నాయక్**



కంటి వెలుగు శిబిరం ప్రారంభిస్తున్న దృశ్యం

**కడ్తాల్,మే 22 ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం అంధత్వ నిర్మూలన కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంతో జీవితాలకు కొత్త వెలుగు లభిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఎంపిపి కమ్లిమొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్ అన్నారు.సోమవారం కడ్తాల్ మండలంలోని చల్లంపల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కడ్తాల్ ఎంపిపి కమ్లిమొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్, స్థానిక సర్పంచ్ గుర్క కృష్ణయ్య యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతుందని లక్షలాది మందికి తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు ద్వారా అత్యాధునిక పరికరాలను వినియోగించి నేత్ర పరీక్షలు నిర్వహిస్తుందని తెలిపారు. కంటి వెలుగు శిబిరం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఎంపిపి కమ్లి మొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్ నాయక్ సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు మంజుల చంద్రమౌళి, ప్రియా రమేష్‌నాయక్, డా. చందసింగ్, మాజీ ఎంపిపి సువాలిపంతు, ఉపసర్పంచ్ జైపాల్‌రెడ్డి, నాయకులు రాజేందర్ యాదవ్, దశరథ్, పాడు, శ్రీను, భీమన్, నారాయణ, దామోదర్‌రెడ్డి, నరసింహ, రాంరెడ్డి, పాండు, రమేష్, వైద్యబృందం, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీవారి సన్నిధిలో కల్వకుర్తి ఎమ్మెల్యే



తిరుపతిలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**కడ్తాల్,మే 22 ప్రభాతవార్త :**
తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామిని సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమెమల్యే స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు ఎమ్మెల్యేను పట్టు వస్త్రాలతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదానాలను అందజేశారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు



జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

**జిల్లెడు చౌదరిగూడ, మే 22,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలో నిర్వహించిన సిఎం కప్ క్రీడా పోటీల నుంచి జిల్లా స్థాయి పోటీలకు క్రీడాకారులు ఎంపికైయారు. ఈ నెల 22వ తేది నుంచి 24వ తేది వరకు జిల్లా స్థాయి పోటీలు జరగనున్నట్లు ఎంపిడిఓ మహెష్‌బాబు తెలిపారు. జిల్లా స్థాయి పోటీలు హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులు తమ నైపున్యాన్ని ప్రదర్శించి మొదటి స్థానంలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం క్రీడాకారులకు సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బాబురావు, కో ఆప్షన్ మెంబర్ నర్సింగరావు శుభాకాంక్షలు తెలిపారు.

### బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా నరేందర్‌గౌడ్ ఎన్నిక



బిఆర్ఎస్ చేవెళ్ల మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా మల్గని నరేందర్‌గౌడ్‌కు ఎన్నికల పత్రాన్ని అందజేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, మే 22, ప్రభాతవార్త**
చేవెళ్ల మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మల్కాపూర్ గ్రామానికి చేందిన మల్గని నరేందర్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం చేవెళ్ల మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మల్గని నరేందర్‌గౌడ్‌కు నియమకపత్రాన్ని చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య అందజేశారు.బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ,మండల స్థాయి కమిటి సభ్యులను ఎన్నుకున్నట్టు చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య తెలిపారు. మండల పార్టీ జాయింట్ కార్యదర్శిగా ఉరడి రాంప్రసాద్, చేవెళ్ల నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ అద్యక్షుడుగా గుడిపల్లి రవీకాంత్‌రెడ్డి,విద్యార్థి విభాగం నియోజకవర్గం అద్యక్షుడునిగా అత్తెల్లి రాఘవేందర్‌రెడ్డి,నియోజకవర్గ సోషల్ మిడియా అద్యక్షుడుగా పోట్ల దయాకర్‌లను ఏకగ్రీవంగా ఎంపిక చేశామని తెలిపారు.

## ఎన్టీఆర్ ఘాట్ వరకు పాదయాత్ర

**ఆమనగల్లు, మే22, ప్రభాతవార్త:**
టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారకరామారావు శతజయంతి సంధర్భంగా ఆయన అభిమానులు ఆమనగల్లు నుండి హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ ఘాట్ వరకు పాదయాత్ర చేపట్టారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ టీడీపీ యూత్ అధ్యక్షుడు ముత్యాల పరమేశ్, తలకొండపల్లి మండల తెలుగు యూత్ మండల పార్టీ అధ్యక్షుడు దేవేందర్‌యాదవ్‌లు పాదయాత్ర చేపటారు. సోమవారం ఆమనగల్లు మండల కేంద్రంలో పాదయాత్రకు స్థానిక టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపి సాగనంపారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థాయి పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పు యాదయ్య, తలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు గడిగే వెంకటస్వామిగౌడ్, వెల్దండ మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్‌యాదవ్, భాస్కర్‌గౌడ్, శ్రీశైలం, యాదగిరి, సత్య నారాయణ,రాము, శ్రీశైలం, అశోక్, బాలకృష్ణయ్య,శరణమయ్య పాల్గొన్నారు.



ఆమనగల్లులో పాదయాత్రతో బయలుదేరుతున్న ఎన్టీఆర్ అభిమానులు

